పౌష్టికాహారం అందించాలి

- అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ
- రివైజ్డ్ ప్రీ స్కూల్ కరికులం ప్రారంభం

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

అచ్చంపేట టౌన్, జూన్ 19 : అచ్చంపేట పట్టణంలోని బాలసదన్‌లో బుధవారం సీడీపీవో దమయంతి ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లకు రివైజ్డ్ ప్రీ స్కూల్ కరికులంను ప్రారంభించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే వంశీకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రివైజ్డ్ ప్రీ స్కూల్ కరికులం ఫర్ ప్రీ ప్రైమరీ స్కూల్ మీద మూడు రోజుల పాటు శిక్షణ ఇవ్వతడం సంతోషకరమన్నారు. అమ్మ తర్వాత అమ్మలా పిల్లలను చూసుకునే అంగన్‌వాడీ టీచర్లకు ఈ ప్రోగ్రాం అభివృద్ధి నైపుణ్యాలను పెంపొందింపజేస్తుందన్నారు. చిన్నారులకు ఆటాపాటలతో విద్యను నేర్పుతూ గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారాన్ని అందించాలని చెప్పారు. అనంతరం సీడీపీవో మాట్లాడుతూ ప్రీ ప్రైమరీ స్కూల్ మీద మూడురోజుల పాటు ట్రైనింగ్ ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఏసీడీపీవోకమల, సూపర్‌వైజర్లు విజయమణి మ్మ, పోషణ్‌అభియాన్ ప్రదీప్ పాల్గొన్నారు.

సర్కారు బడుల్లోనే చదివించాలి

అచ్చంపేట టౌన్, జూన్ 19 : సర్కారు బడుల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని.. గొప్పవాళ్ల చదువులు ప్రభుత్వ పాఠశాలల్లోనే కొనసాగాయని ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. బుధవారం అచ్చంపేటలోని జెడ్పీ బాయ్స్ హైస్కూల్‌లో బడిబాట ముగింపు కార్యక్రమం నిర్వహించగా ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రాభివృద్ధికి గానూ ప్రభుత్వం విద్య, వైద్యంపైనే దృష్టి సారించిందని తెలిపారు. నియోజకవర్గం విద్య, వైద్యంలో వెనకబడిందని.. అందుకే వైద్యపరంగా అన్ని వసతులు కల్పించామన్నారు. తాగునీరు, విద్యార్థినిలకు మూత్రశాలలు, కంప్యూటర్ ల్యాబ్, ప్రయోగశాల వసతులు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు హెచ్ఎం జీవన్‌కుమార్ వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో రామారావు, ఏఎంవో షర్పుద్దీన్, ఉపాధ్యాయులు, నాయకులు, కౌన్సిలర్ నిర్మలా బాలరాజు పాల్గొన్నారు.

ప్రతిఇంటికీ మిషన్ భగీరథ నీరు

కాలనీలో పర్యటిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రమ్యానాగరాజు

కొల్లాపూర్ జూన్ 19: మున్సిపాలిటీ పరిధిలోని ప్రతిఇంటికీ మిషన్ భగీరథ నీరు అందించేందుకు కృషి చేస్తామని మున్సిపల్ చైర్‌పర్సన్ మేకల రమ్యానాగరాజు అన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని 5,7,8,9 వ వార్డుల్లో మున్సిపల్ వై స్ చైర్‌పర్సన్ మైమూదాబేగం, కౌన్సిలర్లు బరిగెల రాముడు యాదవ్, బరిగెల శ్రీలక్ష్మి, నయీం, మిషన్ భగీరథ డీఈ శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఆమె పర్యటించింది. ఈ సందర్భంగా తాగునీటితోపాటు వివిధ సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వారి వెంట నాయకులు రెడ్డి సత్యం, ఖాదర్‌పాషా, వేణుగోపాల్ తదితరులు ఉన్నారు.

ఫీజులను నియంత్రించాలి

అనిల్

అచ్చంపేట టౌన్, జూన్ 19 : ప్రైవేటు బడుల్లో ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు పర్చాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అనిల్‌కుమార్ అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మట్లాడుతూ.. ప్రైవే టు, కార్పొరేట్ పాఠశాలల్లో 25శాతం పేద విద్యార్థులకు విద్యనందించాలని, నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫాంల పేరుతో తల్లిదండ్రుల నుండి రూ.వేలు దండుకుంటున్నారన్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేద న వ్యక్తం చేశారు. ఫిట్‌నెస్‌లేని స్కూల్‌బస్సులను వెంటనే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్షను రద్దు చేసి, మళ్లీపరీక్ష నిర్వహించి విద్యార్థులకు న్యా యం చేయాలని కోరారు.

నిబంధనలకు విరుద్ధంగా ఫీజుల వసూళ్లు

కొల్లాపూర్, జూన్ 19 : ప్రైవేట్ పాఠశాలల్లో నిబంధనలకు విరుద్ధంగా వసూలు చేస్తున్న ఫీజులను నియంత్రించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లాకార్యదర్శి ప్రేమ్‌కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలో విలేకరులతో మాట్లాడుతూ విద్యాధికారుల నిర్లక్ష్యం మూలంగా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం విచ్చలవిడిగా ఫీజులను వసూలు చేస్తున్నాయని విమర్శించారు. లేనిచో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

ఉపాధ్యాయులను నియమించాలి

కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న సభ్యులు

తిమ్మాజిపేట, జూన్ 19 : మండలంలోని బావాజీపల్లి ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు బుధవారం నాగర్‌కర్నూల్ కలెక్టర్ బదావత్ సంతోశ్‌ను కలిసి ఉపాధ్యాయులను నియమించాలని వినతిపత్రాన్ని అందజేశారు. పాఠశాలలో 100 విద్యార్థులకు గానూ కేవలం ఇద్దరు మాత్రమే ఉపాధ్యాయులు ఉన్నారన్నారు. ఉపాధ్యాయుల పోస్టులను మంజూరు చేసి వారిని నియమించాలని కోరారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో అభివృద్ధి కమిటీ చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి, కార్యదర్శి శేఖర్, కోశాధికారి సుధాకర్‌గౌడ్, సభ్యులు, సరితారెడ్డి, శేఖర్ రెడ్డి, వెంకటస్వామి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ఉద్యోగ అవకాశం

★NBFC కంపెని నందు పని చేయుటకు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్ కావలెను. జీతం 15K నుండి 20K వరకు ఇవ్వబడును. సం.ప్ర. 8660148086, 9590125555.
NT-MBNR

EDUCATION

★రెగ్యులర్ & డిస్టెన్స్ అడ్మిషన్స్: డిగ్రీ, PG, B.Tech., Diploma, D-ఫార్మసీ, B-ఫార్మసీ, D.Ed., B.Ed., B.P.Ed., MBA, MCA, B.Sc (Agri), B.Sc (నర్సింగ్), GNM. *4 నెలల్లో పరీక్షలు. 8866977112, 339.
NT-333727

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

ధరణి పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించాలి

- ఫిర్యాదులపై రోజువారీగా పర్యవేక్షణ
- కలెక్టర్ బదావత్ సంతోశ్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ బదావత్ సంతోశ్

నాగర్‌కర్నూల్, జూన్ 19 : ధరణి పోర్టల్ పెండింగ్ దరఖాస్తులను వెనువెంటనే పరిష్కరించాలని, ధరణి ఫిర్యాదుల పరిష్కారానికి రోజువారీగా పర్యవేక్షణ అవసరమని, రోజూ టెలికాన్ఫరెన్స్ నిర్వహిస్తామని కలెక్టర్ బదావత్ సంతోశ్ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం కలెక్టర్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ సీతారామారావుతో కలిసి ఆర్డీవోలు, తాసీల్దార్లతో ధరణి పెండింగ్ ఫిర్యాదుల పరిష్కారానికి కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ధరణి స్పెషల్‌డ్రైవ్‌లో పెండింగ్ భూ సమస్యలను రానున్న పదిరోజుల్లో పరిష్కరించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ సీతారామారావు జిల్లా వ్యాప్తంగా ఉన్న పెండింగ్ దరఖాస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ధరణిలో వివిధ మాడ్యూల్స్ కింద దాఖలైన దరఖాస్తులను తక్షణమే పరిశీలిస్తూ యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని ఆదేశించారు. ఆయా దరఖాస్తులకు సంబంధించి ఇప్పటికే క్షేత్రస్థాయిలో పరిశీలన పూర్తయిన వాటిని మూడు, నాలుగు రోజుల్లో పరిష్కరించాలని, ఏ ఒక్క దరఖాస్తు కూడా పెండింగ్‌లో లేకుండా వారం వ్యవధిలోపు అన్నింటినీ పరిష్కరించాలని స్పష్టమైన గడువు విధించారు. తను ప్రతిరోజూ ధరణి దరఖాస్తుల పరిష్కారంపై పర్యవేక్షణ ఉంటుందన్నారు. రోజువారీగా ధరణి ఫిర్యాదుల పరిష్కార వివరాలను తెలుసుకోనున్నట్లు తెలిపారు. ధరణి ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలన్నారు. రోజువారి ప్రగతిని సాధించి, మండలాల్లో పెండింగ్ ఫిర్యాదులు లేకుండా, దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అధికంగా ధరణి దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్న మండలాల అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించి పూర్తి చేయాలన్నారు. మండలాల వారీగా ఉన్న పెండింగ్ దరఖాస్తుల వివరాలను తాసీల్దార్ల పరిష్కారంకోసం తను ప్రతిరోజూ టెలీకాన్ఫరెన్స్ నిర్వహిస్తానన్నారు. సంబంధిత మండలాల తాసీల్దార్లతో ఆర్డీవోలు రోజుగా పర్యవేక్షణ చేసి ధరణి ఫిర్యాదులు త్వరితగతిన పరిష్కార మయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆర్డీవోలను కలెక్టర్ ఆదేశించారు. తమ మండలాల పరిధిలో ఉన్న మిల్లులను తాసీల్దార్లు సందర్శించి ఆయా మిల్లులకు కేటాయించిన ధాన్యం వివరాలతోపాటు ప్రస్తుతం మిల్లులో ఉన్న స్టాక్ ఎంత ఉంది, ఇప్పటివరకు సీఎంఆర్‌కు అందించిన రోజువారి బియ్యం వివరాలను తనకు తెలియజేయాలని తాసీల్దార్లను కలెక్టర్ ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంకోసం రాష్ట్రస్థాయిలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజావాణిలో అర్జీలను కూడా వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. అంతకుముందు మండలాల వా రీగా తాసీల్దార్లను పరిచయం చేసుకున్నారు. సమావేశం లో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, ఆర్డీవోలు నాగరాజు, శ్రీనివాసులు, మాధవి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ జాకీర్‌అలీ, శ్రీనివాసులు, కార్తీక్‌కుమార్, ఈడీఎం నరే శ్ పాల్గొన్నారు.

సికిల్‌సేల్ వ్యాధి అనేది జన్యుపరమైన రుగ్మత

- జిల్లా అదనపు కలెక్టర్ సీతారామారావు

మన్ననూర్ ఎస్టీ ఆశ్రమ పాఠశాలలో అవగాహన కల్పిస్తున్న ఐటీడీఏ పీవో

నాగర్‌కర్నూల్, జూన్ 19 : సికిల్‌సేల్ వ్యాధి అనేది జన్యుపరమైన రుగ్మతలతో వస్తుందని జిల్లా అదనపు కలెక్టర్ సీతారామారావు అన్నారు. బుధవారం వరల్డ్ సికేల్ సేల్ అనీమియా అవేర్నెస్‌డే సందర్భంగా జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన అవేర్నెస్ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సీతారామారావు, డీఎంహెచ్‌వో సుధాకర్ సుధాకర్‌లాల్‌లు అవగాహన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యాధి ద్వారా ఆరోగ్యకరమైన ఎర్రరక్తకణాల కొరత ఏర్పడుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్త సికేల్‌సేల్ అనీమియాను నిర్మూలించడానికి ఎంతగానో కృషి చేస్తున్నాయన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో అదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, ఖమ్మం, నిర్మల్, కుమ్రంభీమ్, ఆసిఫాబాద్, నాగర్‌కర్నూల్, ములుగు, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, వికారాబాద్, నల్లగొండ, మహబూబ్‌నగర్, రంగారెడ్డి వంటి 14 జిల్లాలో సివిల్‌సెల్ ఎలిమినేషన్ మిషన్ కార్యక్రమం కొనసాగుతున్నాయన్నారు. అదివాసి సముదాయాలకు చెం దిన ప్రజల జీవితాలకు భద్రత కల్పించి సికిల్ సేల్ అనీమియా నుంచి విముక్తితోపాటు ఈ వ్యాధి బారినపడిన 2.5లక్షల మంది పిల్లలు, కుటుంబాల జీవితాలను రక్షించాలని సంకల్పించారన్నారు. జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ మన జిల్లాలో సికిల్‌సేల్ అనీమియా పరీక్షల ని ర్వహణ కొనసాగుతుందని, నేడు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించి 50మంది విద్యార్థులకు సికిల్ సేల్ పరీక్షలు నిర్వహించామన్నారు. కార్యక్రమంలో సికిల్ సేల్ అనీమియా స్పె షల్ ఆఫీసర్ బాలునాయక్, ఐటీడీఏ పీవో కమలాకర్, డిప్యూటీ డీఎంహెచ్‌వో వెంకటదాసు, ప్రోగ్రామ్ అధికారులు ప్రదీప్, డాక్టర్ కృష్ణమోహన్, డాక్టర్ నారాయణస్వామి, అసిస్టెంట్ మలేరియా అధికారి శ్రీనివాసులు, కేశవులు, ప్రధానోపాధ్యాయురాలు లత పాల్గొన్నారు.

సికెల్‌సేల్ వ్యాధిపై అవగాహన ఉండాలి

అమ్రాబాద్, జూన్ 19 : సికెల్‌సెల్‌పై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఐటీడీఏ పీవో రోహిత్ గోపిడి అన్నారు. బుధవారం సికెల్‌సెల్ వ్యాధి అవగాహన దినోత్సవం సందర్భంగా మండలంలోని మన్ననూర్ పీటీజీ బాలురు, ఎస్టీ ఆశ్రమ బాలికల పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రక్తహీనత, పౌష్టికాహార లోపం వల్ల సికెల్‌సెల్ వ్యాధి వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. నీటిని ఎక్కువగా తాగడం, పౌష్టికాహారం, హిమోగ్లోబిన్‌ను పెంచే పండ్లు, ఆకుకూరలను ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. అంతకుముందు విద్యార్థులతో కలిసి ప్లకార్డులతో గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం మన్ననూర్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యులు సుధాకర్, ఆయుష్మాన్ వైద్యుడు జాన్సన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సికెల్‌సెల్ వ్యాధిపై జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమం లో ప్రిన్సిపాల్స్ పద్మావతి, రాజేశ్వరి, ఉపాధ్యాయులు, ఆరోగ్య కార్యకర్తలు మారుతమ్మ, సరస్వతి, తిరుపతమ్మ, ఏఎన్ఎం జగన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి

బిజినేపల్లి, జూన్ 19 : పంచాయతీ కార్యదర్శులు తమకు కేటాయించిన గ్రామాల్లో ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎంపీడీవో ఖతాలప్ప అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన ఛాంబర్‌లో పంచాయతీ కార్యదర్శులకు సమావేశం నిర్వహించారు. హరితహారం టార్గెట్‌ను పూర్తి చేయాలన్నారు. చనిపోయిన మొక్కల స్థానాల్లో కొత్త వాటిని నాటాలని, రక్షణ కంచెలను ఏర్పాటు చేయాలన్నారు. వర్షాకాలం దృష్ట్యా పారిద్ధ్యం లోపించకుండా ఎప్పటికప్పుడు గ్రామాల్లో చర్యలు తీసుకోవాలన్నారు.

ఉపాధి కూలీల శాతాన్ని పెంచాలని సూచించారు. పారిశుధ్య ంపై ఎప్పటికప్పుడు వివరించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీవో రాములునాయక్, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

ఊర్కొండ, జూన్ 19 : జకినాలపల్లికి చెందిన పొలే క్రిష్ణయ్య అనారొగ్యంతో మంగళవారం రాత్రి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ద్యాప నికిల్‌రెడ్డి తన అనుచరులతో బాధిత కుటుంబానికి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ క్రిష్ణారెడ్డి, చంద్రయ్య, చిన్న వెంకటయ్య, లక్ష్మ య్య, ఈదమయ్య, గెల్వలయ్య పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

వంగూరు, జూన్ 19 : మండల కేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయ ఆవరణలో బుధవారం వివిధ గ్రామాలకు చెందిన ఆరుమంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను జెట్పీటీసీ కేపీఎన్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్యాణలక్ష్మి చెక్కులను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డీటీ వెంకటరమణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పండిత్‌రావు, ఎంపీటీసీ రమేశ్ గౌడ్, నాయకులు వెంకటయ్య పాల్గొన్నారు.

కుటుంబానికి ఆర్థికసాయం

వెల్దండ, జూన్ 19 : మండల కేంద్రానికి చెందిన బైక్ మెకానిక్ పాండు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని బుధవారం ఎర్రశ్రీను పరామర్శించారు. కుటుంబసభ్యులను ఓదార్చి రూ.3వేలను అందజేశారు. కార్యక్రమంలో కృష్ణ, పుల్లయ్య, మట్టనాగేష్‌గౌడ్, హమీద్ పాల్గొన్నారు.

వైభవంగా బోనాలు

చారకొండ, జూన్ 19 : మండలంలోని జూపల్లిలో గ్రామ దేవత కోటమైసమ్మ బోనాలు బుధవారం వైభవంగా జరుపుకొన్నారు. గ్రామంలో మహిళలు బోనాలు ఎత్తుకొని డప్పుచప్పులతో ఊరేగింపుగా వెళ్లి బొడ్రాయి వద్ద ప్రదక్షిణలు చేశారు. కోటమైసమ్మ వద్ద మొక్కులు చెల్లించుకొని నైవేద్యం సమర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం, సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కర్‌రావు, డీసీసీ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటయ్యయాదవ్, నాయకులు బాలేమియా, బాలరాజు, ముజ్జు తదితరులు పాల్గొన్నారు.

బోనాలతో వెళ్తున్న మహిళలు

పేదలకు ఇండ్లు, స్థలాలు కేటాయించాలి

శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న దేశ్యానాయక్

అచ్చంపేట రూరల్, జూన్ 19 : నియోజకవర్గంలోని పేదలకు ప్రభుత్వం ఇండ్లు, ఇంటిస్థలాలను కేటాయించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎల్.దేశ్యానాయక్ డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని పటేల్ ఫంక్షన్ హాల్‌లో సీపీఎం డివిజన్‌స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను దేశ్యానాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సీనియర్ కామ్రేడ్ సింగారం చిన్న అంజనయ్య సీపీఎం జెండాను ఎగురవేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. దేశంలో రాజకీయ పరిస్థితులపై అవగాహన కల్పించారు. కమ్యూనిస్టు పార్టీలు నిరంతరం పేదలపక్షాన చేరి పోరాటాలు చేస్తాయని, వాటి ద్వా రానే గుర్తింపు లభిస్తుందన్నారు. కార్యక్రమంలో మండలకార్యదర్శి మల్లేశ్, నాగరాజు, శం కర్‌నాయక్, పార్టీ శాఖ కార్యదర్శులు, నాయకులు వెంకటయ్య, చంద్రయ్య, బాలు, రజిత, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

24 మి.మీ., వర్షపాతం నమోదు

కొల్లాపూర్, జూన్ 19 : కొల్లాపూర్, కోడేరు, పెంట్లవెల్లి మండలాల పరిధిలో మంగళవారం రాత్రి 24 మి.మీ., వర్షపాతం నమోదైనట్లు కొల్లాపూర్ వర్షపాత నమోదు కేంద్రం అధికారులు తెలిపారు. మండల పరిధిలో పదునుకు సరిపడ వాన రావడంతో రైతులు పొలాల్లో విత్తనాలు వేసే పనులకు సిద్ధమయ్యారు. ఈ నెల6వ తేదీన 59 మి.మీ., వర్షం కురిసింది. అప్పుడు విత్తనాలు వేసుకున్న రైతులకు మంగళవారం రాత్రి కురిసిన వాన ఊతం ఇచ్చినట్లయ్యింది.

ఆల్బెండజోల్ పంపిణీ ఏర్పాటు పూర్తి

తిమ్మాజిపేట, జూన్ 19 : జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా బుధవారం మండలంలో ఆల్బెండజోల్ మాత్రల పంపిణీకి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల వైద్యాధికారి ఇస్మాయిల్ తెలిపారు. మండలంలో 0–19 ఏండ్ల పిల్లలు 10,576 మంది ఉన్నారని, వారందరికీ పంపిణీకి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో, కళాశాల, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇప్పటికే మాత్రలను అందించినట్లు తెలిపారు. వివిధ కారణాలతో మాత్రలు వేసుకోని వారికి ఈ నెల 27న తిరిగి అందిస్తామన్నారు.

ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు

తాడూరు, జూన్ 19 : మండల కేంద్రంలో బుధవారం యూత్‌కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధానకార్యదర్శి వినోద్, అన్వర్, మల్లేశ్, మహేష్ ఉన్నారు.

అచ్చంపేటలో

అచ్చంపేట రూరల్, జూన్ 19: కాంగ్రెస్‌పార్టీ జాతీయ నాయకుడు రాహుల్‌గాంధీ జన్మదినాన్ని అచ్చంపేటలోని రాజీవ్‌చౌరస్తాలో బుధవారం నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే వంశీకృష్ణ హాజరై కేక్ కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నీట్ వ్యవహారంలో బాధ్యులను శిక్షించాలి

వెల్దండ, జూన్ 19 : నీట్ పరీక్ష వ్యవహారంతో విద్యార్థులను మోసం చేసిన బాధ్యులను కఠినంగా శిక్షించాలని అజిలాపూర్ గ్రామ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రమేశ్‌గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ.. నీట్ అక్రమాలతో లక్షలాదిమంది విద్యార్థుల భవిష్యత్ ప్రమాదంలో పడినా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ప్రధానిమోదీ, కేంద్ర మంత్రులు నీట్ వ్యవహారంపై స్పందించాలన్నారు.

నేడు వాహనాల వేలం

అచ్చంపేట టౌన్, జూన్ 19 : అచ్చంపేటలోని ఎక్సైజ్ కార్యాలయంలో నేడువాహనాల వేలం నిర్వహిస్తున్నట్లు సీఐ కృష్ణయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వివిధ కేసుల్లో పట్టుబడిన 9 వాహనాలను అచ్చంపేట ఆబ్కారీ స్టేషన్ ఆవరణలో బుధవారం బహిరంగవేలం నిర్వహిస్తుట్లు తెలిపారు. ఆసక్తిగల వారు బైక్‌లకు రూ.5వేలు, 4వీలర్ వాహనాలకు రూ.20వేలు ప్రవేశ రుసుం చెల్లించి వేలంలో పాల్గొనాలన్నారు. వేలంలో వాహనాలు దక్కించుకోని వారికి రుసుం తిరిగి చెల్లిస్తామన్నారు. వేలంలో తుది నిర్ణయం ఉన్నత అధికారులదేనని పేర్కొన్నారు.

పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

కల్వకుర్తి రూరల్, జూన్ 19 : గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న మల్టీ పర్పస్ వర్కర్స్‌ల పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే అందించాలని సీఐటీయూ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం కల్వకుర్తి పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద తెలంగాణ పంచాయతీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపీడబ్ల్యూను వెంటనే రెగ్యులరైజ్ చేసి వారికి పీఎఫ్, ఈఎస్ఐ సదుపాయాలను కల్పించాలన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి ఎంపీడీవో వెంకట్రాములుకు అందజేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు మహేశ్, శంకర్, మైసమ్మ, అర్జున్, మల్లేశ్, కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

హరితగ్రామంగా తీర్చిదిద్దాలి

కల్వకుర్తి రూరల్, జూన్ 19 : గ్రామంలో విస్తృతంగా మొక్కలను నాటి హరితగ్రామంగా తీర్చిదిద్దాలని ఎంపీడీవో వెంకట్రాములు అన్నారు. మండలంలోని ఎల్లికట్టకు ఆయన సందర్శించి హరితహారం కోసం తీసిన మొక్కల గుంతలను పరిశీలించి హరితగ్రామంగా తీర్చాలన్నారు. అనంతరం గ్రామ ఉపప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో సికిల్‌సెల్ అనిమియా వ్యాధిపైన వైద్యసిబ్బందితో ర్యాలీ నిర్వహించి గ్రామస్థులకు అవగాహన కల్పించారు. అనంతరం పంచాయతీలో రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో కార్యదర్శి ఇతర సిబ్బంది తదితరులున్నారు.

మొక్కలకోసం తవ్విన గుంతలను పరిశీలిస్తున్న ఎంపీడీవో

నిర్వహణ గాలికి !

- జొన్నలబొగుడ రిజర్వాయర్ బండపై కమ్ముకున్న కంపచెట్లు
- మూసుకుపోయిన రహదారి
- పట్టించుకోని అధికారులు

జొన్నలబొగుడ రిజర్వాయర్ కట్టపై కమ్ముకున్న కంపచెట్లు ఇవే..

కమ్మేసిన ముళ్లపొదలు

కోడేరు, జూన్ 19 : మండలంలోని ఖానాపూర్ శివారులో ఉన్న జొన్నలబొగుడ రిజర్వాయర్ నిర్వహణను అధికారులు గాలికి వదిలేశారు. దీంతో రిజర్వాయర్ కట్ట వెనుక, ముందు భాగాల్లో కంపచెట్లు దట్టంగా కమ్ముకున్నాయి. ఖానాపూర్ శివారులోని తంబళ్ల చెరువును జొన్నలబొగుడ రిజర్వాయర్‌గా నిర్మించారు. 2005లో సుమారు రూ.20 కోట్ల వ్యయంతో రిజర్వాయర్ నిర్మాణం పనులను పూర్తి చేశారు. ప్రతి ఏటా ఎంజీకేఎల్ఐ అధికారులు రిజర్వాయర్ కట్టపై పెరుగుతున్న కంపచెట్లను తొలగించేవారు. 2001 సెప్టెంబర్ వరకు ఈ రిజర్వాయర్ నిర్వహణ గడువు ముగియడంతో దీని నిర్వహణను పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. రెండేళ్లుగా రిజర్వాయర్ నిర్వహణను గాలికి వదిలేయడంతో కట్ట వెనుక, ముందు భాగాల్లో కంపచెట్లు దట్టంగా పెరిగాయి. దీంతో కట్ట ఉన